ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com








సంపుటి-1 | సంచిక - 123 | ఆదివారం 01 ఫిబ్రవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Sathyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati


నేడు పార్లమెంటులో

## కేంద్ర బడ్జెట్

ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్

ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 31 :**

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి (మిగతా 2లో)



## కల్తీ నిజమే..! జంతువుల కొవ్వు అబద్ధం

- పామాయిల్, రసాయనాలతో కల్తీ నెయ్యి..
- జంతు కొవ్వు ఆనవాళ్లు లేవని స్పష్టం.. టిటిడి అధికారుల నిర్లక్ష్యం..
- బాధ్యులపై చర్యలకు రంగం సిద్ధం..
- వైసీపీ క్లీన్ ఛిట్ ప్రయత్నాలపై కూటమి ఆగ్రహం..
- సిట్ చార్జిషీట్‌తో చంద్రబాబు ఆరోపణలకు గట్టి దెబ్బ..

**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూకు వాడిన నెయ్యి కల్తీ అయిందంటూ అప్పట్లో చంద్రబాబు చేసిన ఆరోపణలు సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు కాగా, తాజాగా సిట్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ అయిన మాట నిజమేనని సిట్ తేల్చింది. అయితే, ఆ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టంచేసింది. పామాయిల్‌తో పాటు కొన్ని రసాయనాలు కలిపి నెయ్యిని కల్తీ చేసినట్లు సిట్ నివేదికలో పేర్కొంది. జంతువుల కొవ్వు విషయంలో ల్యాబ్‌ల నుంచి వచ్చిన నివేదికలను కూడా సిట్ ప్రస్తావించింది. నెయ్యిలో 10 శాతం కంటే తక్కువగా కొవ్వు కలిసినట్లయితే గుర్తించడం సాధ్యం కాదని ల్యాబ్ అధికారులు తెలిపినట్టు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. అయినప్పటికీ, జంతువుల కొవ్వు ఆనవాళ్లు లభించలేదన్న నిర్ధారణకు సిట్ వచ్చింది. అదే సమయంలో లడ్డూ తయారీ విషయంలో టీటీడీలోని కొంతమంది కీలక అధికారులు రాజీపడ్డారని సిట్ దర్యాప్తులో (మిగతా 2లో)

## తిరుమల నెయ్యి వివాదంలో ఈడీ ఎంట్రీ

- సిట్ చార్జిషీట్‌తో బయటపడిన భారీ లావాదేవీలు..
- మాజీ ఈవో అనీల్‌కుమార్ సింఘాల్ సహా ముగ్గురు అధికారులపై చర్యలకు సిఫార్సు....
- 36 మంది నిందిదుల వివరాలు, రిమాండ్ రిపోర్ట్ ఈడీ చేతికి... రూ 235 కోట్ల కుంభకోణం ..
- కేసు నమోదు దిశగా ఈడీ

**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**

తిరుమల నెయ్యి వివాదం మరో కీలక మలుపు తీసుకుంది. ఇప్పటికే ఈ కేసుపై లోతైన విచారణ పూర్తి చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంతో పాటు ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో గతంలో ఈవోగా పనిచేసిన ప్రస్తుత ఈవో అనీల్‌కుమార్ సింఘాల్ సహా ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకోవాలని సిట్ స్పష్టంగా సిఫారసు చేసింది. ఈ కేసులో నెయ్యి సరఫరా, నాణ్యత ప్రమాణాలు, కల్తీ విధానం, లాభాల పంపకం వంటి అంశాలపై సిట్ విస్తృత స్థాయిలో దర్యాప్తు జరిపింది. మొత్తం రూ.235 కోట్ల విలువైన ఈ కుంభకోణంలో హవాలా మార్గాల ద్వారా భారీ మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు కీలక ఆధారాలు (మిగతా 2లో)

గుంటూరు.. పల్నాడులో

## రాజకీయ రణం

- లడ్డూ వివాదంపై వీధుల్లోకి దిగిన నేతలు..
- అంబటి రాంబాబును అడ్డుకున్న టీడిపి శ్రేణులు..
- పోలీసులపై అంబటి ఆగ్రహం..
- పల్నాడులో విడదల రజనీ కారుకు అడ్డంకి..
- ఆలయాల వద్దే రాజకీయ ఘర్షణలు..



**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**

గుంటూరు జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా తీవ్రంగా వేడెక్కింది. తిరుమల లడ్డూ అంశంపై వైఎస్సార్‌సీపీ చేపట్టిన పాప ప్రక్షాళన పూజల కార్యక్రమం నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును టీడీపీ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో గుంటూరు జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు (మిగతా 2లో)

భారతీ సిమెంట్స్

## లీజుపై చర్యలు

- సున్నపురాయి గనుల రద్దు దిశగా అడుగులు..
- జగన్ కుటుంబానికి చెందిన లీజులపై గనులశాఖ చర్యలు..
- ఏసీసీ, రామ్‌కో సిమెంట్స్ లీజులపైనా ఫైలు కదలిక...



**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**

రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో గనుల శాఖ కీలక అడుగులు వేస్తోంది. మాజీ సీఎం జగన్ కుటుంబానికి చెందిన భారతి సిమెంట్స్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల వ్యవహారం తాజాగా కొత్త మలుపు తిరిగింది. ఈ లీజులు అక్రమంగా మంజూరయ్యాయని పేర్కొంటూ ఇప్పటికే గనుల శాఖ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై భారతి సిమెంట్స్ యాజమాన్యం వివరణ ఇస్తూ... తమకు ఇచ్చిన లీజులు నిబంధనల ప్రకారమేనని స్పష్టం చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో చట్టబద్ధంగానే లీజులు కేటాయించారని గుర్తు చేస్తూ... ఇప్పుడు అవే లీజులు చట్ట విరుద్ధమని ఎలా అంటారని ప్రశ్నించింది. లీజులు రద్దు చేయాలన్న ముందస్తు ఉద్దేశంతోనే నోటీసులు జారీ చేశారని (మిగతా 2లో)

జంగిల్ రాజ్‌గా రాష్ట్రం

## ప్రతిపక్ష నేతలపై హత్యాయత్నం

### అంబటిని పరామర్శించిన జగన్



**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**

మాజీ మంత్రి అంబటి రాంబాబుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫోన్ చేసి పరామర్శించారు. అంబటి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైఎస్ జగన్ ధైర్యం చెబుతూ, రాష్ట్రం పూర్తిగా జంగిల్‌రాజ్‌గా మారిపోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు దుర్మార్గాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని వైఎస్‌జగన్ విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే దాడులు, హత్యాయత్నాలకు దిగుతున్నారని ఆరోపించారు. ప్రజలన్నీ చూస్తున్నారని, ఈ అరాచక పాలనను ప్రజలు సహించబోరని స్పష్టం చేశారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకుల్లా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమన్నారు. అంబటికి వైఎస్సార్‌సీపీ మొత్తం అండగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అంబటిపై జరిగిన హత్యాయత్నాన్ని వైఎస్సార్‌సీపీ అత్యంత సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. తిరుమల లడ్డూ విషయంలో సిట్ ల్యాబ్ రిపోర్టుల ఫలితాలతో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే హింసను రాజేస్తున్నారని ఆరోపించింది. ఆ కుట్రలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వరుస దాడులు జరుగుతున్నాయని, పథకం ప్రకారమే అంబటిపై హత్యాయత్నం చేశారని వైఎస్సార్‌సీపీ పేర్కొంది. ఈ ఘటనను కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించింది. అంబటిపై జరిగిన హత్యాయత్నం, రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతల పరిస్థితిపై కేంద్ర హోంశాఖకు వైవీ సుబ్బారెడ్డి లేఖ రాయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే హింసకు అండగా నిలుస్తోందని, ఈ అరాచకానికి తగిన సమాధానం ప్రజలే ఇస్తారని వైఎస్సార్‌సీపీ హెచ్చరించింది.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో నల్లచట్టం

- రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్
- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు..
- అందుకోసం 700 కోట్లు తగలేశారు..
- సిఎం చంద్రబాబునాయుడు
- కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ..
- గిన్నిస్ రికార్డుకెక్కిన కార్యక్రమం
- సైకిల్‌పై ప్రజావేదిక వద్దకు చేరిక..



**రామకుప్పం (తెలుగోడు), జనవరి 31 :**

ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత (మిగతా 2లో)



## సంబరాలు చేసుకునేకీ వైసీపీ శ్రేణులకు సిగ్గుండాలి



- దేవదేవుడికి అపచారం చేసి అబద్దాలా..
- కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా..
- వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు...
- సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్..

**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**


కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసం లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు (మిగతా 2లో)

అమరావతిలో

## బిట్స్ పిలాని

### పది వేల మందికి విద్య, వందల మందికి ఉపాధి అవకాశాలు

**అమరావతి (తెలుగోడు), జనవరి 31 :**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. ప్రతిష్టాత్మక బిర్లా సాంకేతిక విజ్ఞాన సంస్థ అమరావతిలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థతో ఇవాళ భూ విక్రయ ఒప్పందం కుదిరింది. దీంతో అమరావతిలో విద్యా రంగ అభివృద్ధికి కొత్త ఊపొచ్చింది. తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెం గ్రామాల్లో మొత్తం 70.011 ఎకరాల భూమిని ఈ విద్యాసంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. భూమి కేటాయింపుకు సంబంధించిన ఒప్పంద పత్రాలపై సంస్థ ప్రతినిధులు, రాజధాని ప్రాంత అభివృద్ధి (మిగతా 2లో)

# సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

*పొగురూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..*
*టిడిపి మాజీ కన్వీనర్ ముసలిరెడ్డి ..*

**పామిడి (తెలుగోడు), జనవరి 31 :**
రాష్ట్రంలో ప్రజల సంక్షేమం అభివృద్ధిని అకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అద్భుతమైన పాలనను అందిస్తుస్తున్నారని టిడిపి రూరల్ మాజీ కన్వీనర్ ముసలిరెడ్డి పేర్కొన్నారు. అధికారులు సచివాలయ ఉద్యోగులు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి టిడిపి రూరల్ మాజీ కన్వీనర్ ముసలిరెడ్డి శనివారం మండల పరిదిలోని పొగురూరులో ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముసలిరెడ్డి మాట్లాడుతూ సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు ప్రజాభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే ఉద్దేశ్యంతో అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు పంపిణీ చేస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు, పెన్సెన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.నర్ ముసలిరెడ్డి పేర్కొన్నారు. అధికారులు సచివాలయ ఉద్యోగులు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి టిడిపి రూరల్ మాజీ కన్వీనర్ ముసలిరెడ్డి శనివారం మండల పరిదిలోని పొగురూరులో ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముసలిరెడ్డి మాట్లాడుతూ సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు ప్రజాభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే ఉద్దేశ్యంతో అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు పంపిణీ చేస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు, పెన్సెన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ భరోసా పెన్సన్ పంపిణీ చేస్తున్న టిడిపి మాజీ కన్వీనర్ ముసలిరెడ్డి


ఏపిటిఎఫ్ (1938) నూతన కార్యవర్గం.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

*ఏపిటిఎఫ్ (1938) నూతన కమిటీ ఎన్నిక*

**పామిడి (తెలుగోడు), జనవరి 31 :**
ఉపాద్యాయుల సమస్యల పరిస్కారానికి ఏపిటిఎఫ్ (1938) ఎల్లవేళలా కృషి చేస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో ఎమ్మార్సీ భవనం వద్ద సమావేశమై ఉపాద్యాయులు శనివారం ఏపిటిఎఫ్ (1938) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సూర్యనాగిరెడ్డి పరిశీలకులుగా ఎన్నికల అధికారులుగా శంకరయ్య, మస్తాన్ వ్యవహరించగా గౌరవ అధ్యక్షులుగా అల్లాబకాష్, అధ్యక్షులుగా వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, అసోషియేట్ అధ్యక్షులుగా రాజా, ఉపాద్యక్షులుగా కిరణ్ ప్రసాద్, ప్రిస్కిల్ల, అదనపు కార్యదర్శిగా రామ్మోహన్, జిల్లా కౌన్సిలర్లుగా శంకరయ్య, రామ్మోహన్, అల్లాబకాష్, మస్తాన్, రామాంజనేయులు, రమేష్ రెడ్డి, నాగరాజు, విజయశాంతిలు ఎన్నికయ్యారు. ఏపిటిఎఫ్ (1938) నూతన కార్యవర్గానికి ఉపాద్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్, ప్రకాష్, రాజేష్


పుట్లూరు రోడ్డులోని రైల్వే గేట్

# పుట్లూరు రైల్వేగేట్ మూడు రోజులు మూసివేత

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**
తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డు రైల్వే గేటును మూడు రోజుల పాటు మూసి వేయనున్నట్లు శనివారం రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ సంతోష్ కుమార్ సింగ్ తెలిపారు. రైల్వే లెవెల్ క్రాసింగ్ పనుల నిమిత్తం ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో రైల్వే గేటును మూసివేస్తామని తెలిపారు. పుట్లూరు, ఆటోనగర్, అనంతపురం నుంచి బైపాస్ మీదుగా కడప వైపు వెళ్లే వాహనదారులు రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ ద్వారా ప్రయాణించాలని ఆయన సూచించారు. ఈ మార్పును వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు.

# బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్న అంబటి రాంబాబు

*వైసీపీని తక్షణమే బ్యాన్ చేయాలి..*
*మంత్రి పిజి భరత్. .*

**గుత్తి (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునుద్దేశించి వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తీవ్రంగా తప్పుబట్టారు. గుత్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబు బుద్ధి, జ్ఞానం లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఇతనిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. వైసీపీ పార్టీని తక్షణమే బ్యాన్ చేయాలన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఏపీకి వచ్చి జగన్‌మోహన్ రెడ్డిని అమెరికా తీసుకెళ్లి శిక్షించాలని కోరుకుంటున్నట్లు మంత్రి టీజీ భరత్ అన్నారు. అక్కడైతే శిక్షలు మరీ కఠినంగా ఉంటాయన్నారు. అప్పుడే మరొకరు ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఇంఛార్జ్ మంత్రి టీజీ భరత్

# ఘనంగా సాయిబాబా విగ్రహావిష్కరణ

**మంత్రి టీజీ భరత్..**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**
స్థానిక సంజీవ్ నగర్‌లో వెలసిన శ్రీ శివ సాయి మందిరంలో 5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన భిక్ష ప్రసాదం వండుతున్న షిర్డీ సాయిబాబా విగ్రహాన్ని శనివారం పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు టీజీ భరత్, శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆవిష్కరించారు. సాయి మందిరంలో పూజలు అందుకునే షిర్డీ సాయి బాబా ఏకశిలా విగ్రహం భారతదేశంలోనే అత్యంత ఎత్తైన సాయిబాబా విగ్రహమని, వరల్డ్ రికార్డ్ ఇండియా వారి అవార్డు వచ్చిందని ఆలయ నిర్వాహకులు తెలియజేయగా, మంత్రి టీజీ భరత్ అద్భుతంగా ఉందని ఆయన కితాబు ఇచ్చారు. మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి ఆలయాన్ని నిర్మించారని నిర్వాహకులు మంత్రి టీజీ భరత్ కి తెలియచేశారు. ఈ సందర్భంగా సాయి మందిరంలో శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి లతో కలిసి మంత్రి టీజీ భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.వి రవీంద్రా రెడ్డి మంత్రి టీజీ భరత్, శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డిలకు శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా షిర్డీ సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.


సాయినాథుని విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి టీజీ భరత్


మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం


వరల్డ్ రికార్డ్ ఇండియా అవార్డులను తిలకిస్తున్న మంత్రి టీజీ భరత్

**రోడ్డును ప్రారంభించిన మంత్రి టీజీ భరత్ ..**
తాడిపత్రి పట్టణం మునిసిపల్ కార్యాలయం సమీపం నుంచి శ్రీ శివసాయి మందిరం వరకు 40 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డును పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు టీజీ భరత్, శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి కలసి ప్రారంభించారు. తదనంతరం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మంత్రి టీజీ భరత్ మరియు ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డిలు రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు.


సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్.


మొక్కలు నాటుతున్న మంత్రి టీజీ

# ఐదు కోట్లతో గుత్తి నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం

**ఘనంగా భూమిపూజ..**
**జిల్లా ఇన్చార్జ మంత్రి పి.సి భరత్..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 31 :**
గుత్తినూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పి.సి భరత్ భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న గుత్తి ఆర్టీసీ బస్టాండ్ స్థానంలో నూతన బస్టాండ్ నిర్మించడానికి ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. దీంతో శనివారం ఆర్టీసీ అధికారులు కొత్త బస్టాండ్ నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జయరాం, తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్‌తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపించండానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాడు అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని వారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ నూతన పథకం అమలు చేస్తు రాష్ట్రంలో అనేక నూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టిన తీసుకెళ్తున్నారని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ఆర్టీసీ బస్టాండ్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు స్వాగతం పలుకుతున్న నాయకులు


పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# పెన్షన్ల పంపిణీలో జిల్లాలో ప్రథమస్థానం

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**
స్థానిక రజక వీధిలో శనివారం ఉదయం శాసన సభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ సబ్బి శివ రామ క్రిష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి 1న పెన్షన్ పంపిణీ చేయవలసి ఉండగా, ఫిబ్రవరి 1న ఆదివారం ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు పెన్షన్ ఒక రోజు ముందుగా అనగా 31.1.2026 న పంపిణీ చేశామని తెలిపారు. తాడిపత్రి పురపాలక సంఘం నకు 9459 మంది పెన్షన్లకు గాను రూ.4,13,98,500లు విడుదల కాగా ఈ రోజు ఉదయం 10.40 గంటలకే జిల్లాలోనే 86.65 శాతంతో ముందంజలో కొనసాగుతూ, సాయంత్రం 6.15 గంటలకు 9459 పెన్షన్లకు గాను 9187 పంపిణీ చేసి 272 మిగులు పెన్షన్లతో జిల్లాలోనే 97.12 శాతంతో తాడిపత్రి పురపాలక సంఘం ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.

# రాత్రికి రాత్రే బంగారం, వెండి ధరలు భారీగా పతనం

**రికార్డు స్థాయి ధరల నుంచి ఒక్కరోజులోనే భారీ పతనం..**
**దశాబ్దంలో అత్యంత ధరల తగ్గుదల..**

**సి. షాషావలి**
**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**
గత కొన్ని నెలలుగా వినియదారులకు చుక్కలు చూపిస్తున్న బంగారం, వెండి ధరలు ఈనెల 30న భారీగా పతనమైనాయి. ఆల్ టైమ్ రికార్డ్ స్థాయికి చేరిన బంగారం, వెండి ధరలు నేడు పాతాళానికి పడిపోయాయి. బంగారం కంటే వెండి కొన్నవారు శనివారం భారీగా నష్టపోయినారు. గత కొన్ని నెలలుగా ఆల్‌టైమ్ హై స్థాయిల్లో ట్రేడైన బంగారం, వెండి ధరలు జనవరి 30న ఒక్కసారిగా భారీగా క్షీణించాయి. పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు ఊహించని విధంగా వచ్చిన ఈ పతనం బులియన్ మార్కెట్‌ను కుదిపేసింది. గత దశాబ్దంలో ఇదే అత్యంత పెద్ద ఒకరోజు ధరల తగ్గుదలగా మార్కెట్ వర్గాలు అభివర్ణిస్తున్నాయి.




బంగారం కంటే వెండిలో పెట్టుబడి పెట్టినవారికి నష్టం ఎక్కువగా కనిపించింది. కేజీ వెండి ధర త్వరలోనే రూ.5--6 లక్షలకు చేరుతుందన్న అంచనాలతో గత వారం రోజులుగా భారీగా కొనుగోళ్లు జరిగాయి. అయితే ధరలు ఒక్కసారిగా కుప్పకూలడంతో, ఇటీవలే కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు.

**దేశీయ మార్కెట్‌లో పరిస్థితి..**
దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఆల్‌టైమ్ హై తర్వాత ఒక్కరోజులోనే 10 గ్రాములకు సుమారు రూ.18,000 వరకు పడిపోయినట్లు సమాచారం. అదే సమయంలో వెండి ధర కేజీ రూ.80,000 దిగువకు చేరిందని బులియన్ మార్కెట్ అప్‌డేట్లు సూచిస్తున్నాయి. దసరా, దీపావళి పండుగల నుంచీ ఆన్‌లైన్ వేదికల ద్వారా బంగారం, వెండిపై భారీగా పెట్టుబడులను రావడం ఇప్పుడు ప్రతికూలంగా మారింది.




**అంతర్జాతీయ కారణాలు..**
ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతలు కొంత తగ్గుముఖం పట్టడంతో సేఫ్–హేవెన్‌గా భావించే బంగారం, వెండిపై డిమాండ్ తగ్గింది. అమెరికన్ డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై మారిన అంచనాలు, కొత్త ఫెడ్ చైర్మన్ నియామకంపై మార్కెట్ స్పెక్యులేషన్, ఈ అంశాలు బులియన్ ధరలపై నేరుగా ప్రభావం చూపాయి. ధరలు రికార్డు స్థాయికి చేరడంతో అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఆన్‌లైన్ లో లాభాలను స్వీకరించేందుకు మొగ్గుచూపారు. ఇన్వెస్టర్ల ఈ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఒక్కసారిగా అమ్మకాలు పెరిగి ధరలు భారీగా పడిపోయాయని విశ్లేషకులు చెబుతున్నారు. వెండి ధరలు ఇప్పటికే 37శాతంకు పైగా పెరిగిన నేపథ్యంలో, ఈ పతనాన్ని ఒక తాత్కాలిక విరామంగా కొంతమంది నిపుణులు అంచనా వేస్తున్నారు.

**డిమాండ్‌పై ప్రభావం..**
రికార్డు ధరల కారణంగా భారతదేశంలో 2025లో బంగారం డిమాండ్ సుమారు 11శాతంకు తగ్గినట్లు అంచనాలు ఉన్నాయి. 2026లో కూడా ఈ తీవ్రఒత్తిడి కొనసాగవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అధిక ధరలు సాధారణ కొనుగోలుదారులను వెనక్కి నెట్టడమే కాకుండా, ఆభరణాల మార్కెట్‌పై కూడా ప్రభావం చూపిస్తున్నాయి.

**పెట్టుబడిదారులకు సూచనలు..**
ఆర్థిక నిపుణుల ప్రకారం బంగారం, వెండి ధరలు ఆర్థిక, రాజకీయ నిర్ణయాలకు అత్యంత సున్నితంగా స్పందిస్తాయి. ధరలు తీవ్రంగా ఒడిదుడుకులు చూపుతున్న సమయంలో అనాలోచిత పెట్టుబడులకు దూరంగా ఉండాలని, దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకెళ్లాలని, ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టకుండా దశలవారీగా పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ధరల పతనం కొందరికి నష్టంగా మారినా, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశంగా కూడా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్ కదలికలు, ఫెడరల్ రిజర్వ్ విధానాలు రాబోయే రోజుల్లో బంగారం, వెండి ధరల దిశను నిర్ణయించనున్నాయి.


పరిహార పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# శ్రీ వేంకటేశ్వర స్వామికి పరిహార పూజలు

*మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ..*

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**
శ్రీ వేంకటేశ్వర స్వామికి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిహార పూజలు నిర్వవిహించారు. తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిసిందన్న దుష్ప్రచారం పూర్తిగా అబద్ధమని రుజువు కావడంతో శ్రీ వేంకటేశ్వర స్వామికి శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ తిరుమల దేవస్థాన పవిత్రతను అపఖ్యాతికి గురిచేసేలా కావాలనే సాగించిన ఆసత్య ప్రచారాలను ఇకనైనా మానుకుని సత్యమార్గంలో నడవాలని, కూటమి నేతలకు సద్బుద్ధి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించామని కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరామని తెలిపారు. స్థానిక శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయానికి వెళ్ళి, పూజలు చేసేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, తన నివాసం వద్దనే శ్రీ వేంకటేశ్వర స్వామికి పరిహార పూజలు నిర్వహించామని తెలిపారు.

# అంబటిని అరెస్టు చేయాలి

*-ఎమ్మెల్యే కాలవ డిమాండ్*

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి చంద్రబాబును అసభ్యంగా దూషించిన మాజీమంత్రి అంబటి రాంబాబును తక్షణం అరెస్టు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అతని వ్యాఖ్యలు వైసీపీ హీన సంస్కృతికి నిదర్శనమని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.

# నేర నియంత్రణే లక్ష్యం

## మహిళల భద్రతకు ప్రాధాన్యం.. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్..

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 31 :**
జిల్లాలో నేరాలను నియంత్రించడమే లక్ష్యంగా మరింత కఠిన చర్యలు చేపట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో శాంతి భద్రతలు, చోరీలు, గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, హత్యలు, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించేలా తగిన సూచనలు, సలహాలు అందించారు. మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చైన్ స్నాచింగ్ ఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో ఎస్‌హెచ్‌వోలు సిబ్బందితో కలిసి బీట్ పెంచాలని, నైట్ విజన్ డ్రోన్లతో నిఘా మరింత పెంచాలని తెలిపారు. హైవేలకు సమీప గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్టాండ్లలో చోరీలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.
దొంగతనాలు, ప్రాపర్టీ కేసులను వేగంగా ఛేధించి రికవరీలు పెంచాలని, ప్రయారిటీ కేసులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతి వారం ప్రాపర్టీ ఆఫెండర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, కేసుల దర్యాప్తును పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సబ్ డివిజన్‌లో ప్రధానమైన ఐదు కేసుల్లో మూడు నెలల్లోపు ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫోక్సో కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి గట్టి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరగా ట్రయల్‌కు వచ్చేలా కృషి చేయాలని అన్నారు.
జిల్లాలో నేరం జరిగిన వెంటనే పోలీసులందరికీ సమాచారం చేరేలా 'ఐ హాలర్ట్' అనే మెసేజ్ విధానాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ మరింత పటిష్టంగా ఉండాలని, ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో పని చేసి ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచేలా చూడాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక్క నెలలో 36 మంది భార్యాభర్తల ఫిర్యాదులు కౌన్సిలింగ్ ద్వారా పరిష్కారమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కీలకంగా పనిచేసిన లాయర్లు నరసింహులు, ప్రభాకర్ రెడ్డిలను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇదే స్ఫూర్తితో అన్ని సబ్ డివిజన్లలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ కొనసాగించాలని సూచించారు. కోర్టుల పరంగా ఎదురయ్యే లీగల్ సమస్యలపై పుట్టపర్తి జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పోలీస్ అధికారులకు న్యాయ సలహాలు, సూచనలు అందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్, డీఎస్పీలు విజయకుమార్, మహేష్, హేమంత్ కుమార్, నరసింగప్ప, శివ నారాయణస్వామి, ఇందిరా, ఎస్‌బీసీఐ వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ సతీష్ కుమార్


విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

## అంబటి రాంబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి

### టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జవనడుకు రంగా..

**గుడిబండ (తెలుగోడు), జనవరి 31 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జవనడుకు రంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా మాజీ మంత్రి అయి ఉండి 40 ఏళ్ళు సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వార్తలు రాయలేని భాషలో తిట్టడం దిగజారుడు రాజకీయమని రాజకీయమంటే హుందాతనం ఉండాలని సూచించారు. మా నాయకుడు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని మేము సైతం అదే బాటలో నడుస్తున్నామని నీలాగా బజారులో డాన్సులు చేయడం ఆవాలు చవాకులు వేయడం మన పార్టీ వాళ్లకు రావని అన్నారు. మేము అనుకుంటే నీవు బయటికి రాలేవని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించే ఇతని పై సుమోటగా కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు




శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూలతో అలంకరణ

## ఘనంగా శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 31 :**
అమరాపురంలో వెలిసిన శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం లో భాగంగా శనివారం రాత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా కళ్యాణోత్సవం భక్తులు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం,, మరియు బ్రాహ్మణులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనిధి భట్టాచార్యులు వేదమంత్రో చ్చారణ ల మధ్య స్వామివారి కల్యాణోత్సవాన్ని జరిపారు. వచ్చిన భక్తాదులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా మంగళ హారతి ,తీర్థప్రసాదాలు అందజేశారు.

**నేడు బ్రహ్మరథోత్సవం..**
శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి బ్రహ్మరథోత్సవం ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మరతాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకోవాలని వారు కోరారు.


శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం జరుగుతున్న దృశ్యం

# లడ్డూ కల్తీ దుష్ప్రచారం బట్టబయలు...

## కూటమి నేతలు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి..

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 31 :**
కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారంటూ కూటమి ప్రభుత్వంలోని పెద్దలు చేసిన దుష్ప్రచారం పూర్తిగా అసత్యమని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన సీబీఐ విచారణ స్పష్టం చేసిందని వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని ఆంజనేయ స్వామి ఆలయంలో వైయస్సార్సీపి శ్రేణులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాదంలో ఎలాంటి కల్తీ లేదని సీబీఐ నివేదిక తేల్చడంతో కూటమి నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేసిన ప్రయత్నాలు పూర్తిగా బట్టబయలయ్యాయన్నారు. ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానం అప్పటి పాలకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కూటమి నేతలు వ్యవహరించారని ఆయన విమర్శించారు. హిందూ మనోభావాలను గాయపరిచేలా కావాలని చేసిన ఈ కుట్రలను వైఎస్ఆర్సిపి తీవ్రంగా ఖండిస్తోందన్నారు.


ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్ల కార్డులతో నినాదాలు చేస్తున్న వైఎస్సార్సీపి శ్రేణులు

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పుట్టపర్తిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టామని, కూటమి ప్రభుత్వంలోని పెద్దల మనసుల్లో ఉన్న ద్వేష భావనలు తొలగి రాష్ట్ర ప్రజలకు మేలు చేసే దిశగా పాలన సాగించాలని దేవుడిని ప్రార్థించామని ఆవుటాల రమణారెడ్డి తెలిపారు. ప్రజలు దాదాపు 160కి పైగా స్థానాలు ఇచ్చి ప్రభుత్వ బాధ్యతలు అప్పగించినప్పటికీ, ఆ తీర్పును గౌరవించకుండా హిందూ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక అక్రమ కేసులు పెట్టడం, అన్యాయాలు చేయడం, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మూడు పార్టీల నాయకులు కలిసినా వైఎస్ఆర్సిపిని నిలువరించలేకపోతున్నారన్న భయంతోనే ఈ తరహా కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు.
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హర్యానాలోని నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు నెయ్యి నమూనాలను పరీక్షించి ఎలాంటి కల్తీ లేదని నిర్ధారించాయని ఆయన గుర్తు చేశారు. గతంలో లడ్డూ కల్తీ అంటూ ప్రచారం చేసి గుడి మెట్లు కడిగిన నేతలు, ఇప్పుడు వెలుగులోకి వచ్చిన నిజాలపై మౌనం పాటించడం తగదన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నారా లోకేష్, జనసేన పార్టీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహా కూటమి ప్రభుత్వంలోని నేతలంతా ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి డిమాండ్ చేశారు.


ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు



పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహసిల్దార్ స్వర్ణలత

## పౌర హక్కులపై ప్రజలకు అవగాహన

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 31 :**
పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామ ఎస్టీ కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ స్వర్ణలత ప్రజల ప్రాథమిక హక్కులపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. చట్టాలను అనవసరంగా దుర్వినియోగం చేయవద్దని, గ్రామాల్లో అందరూ కలిసి సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కులాయప్ప, పిచ్చివాళ్ళ సిబ్బంది గ్రామస్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి

## ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 31 :**
ఉగాది పండుగ నాటికి మండలంలో నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలు పూర్తీ చేయాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఆయన ఈదుల ముష్టూరు, బత్తలపల్లి, సంజీవపురం గ్రామాల్లో పర్యటించి ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అనంతరం సంజీవపురం కేజీబీవీ పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే బత్తలపల్లిలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందించాలని తెలిపారు. అనంతరం అధికారులతో సమావేశమై హౌసింగ్, విద్య అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహనాయుడు, తాహసిల్దార్ స్వర్ణలత, ఎంఈఓ చాముండేశ్వరి, ఇఓఆర్డీ క్రిష్టప్ప, హౌసింగ్ ఏఈ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.


బత్తలపల్లి లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు కొడుతున్న వైఎస్ఆర్సిపి నేతలు

## భక్తుల విశ్వాసాలతో రాజకీయాలు

### కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ తీవ్ర విమర్శలు..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 31 :**
కూటమి ప్రభుత్వ పెద్దలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే దుర్మార్గపు రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్సీపీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం మండల కేంద్రం బత్తలపల్లిలోని లక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో కూటమి ప్రభుత్వ పెద్దలకు మంచి బుద్ధి ప్రసాదించాలని, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని శిక్షించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నారికేళాలు కొట్టి దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని, ఆ వైఫల్యాలను ప్రజల దృష్టి నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలు చేస్తూ తప్పుడు ప్రచారాలకు తెరలేపుతోందన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం, జగన్మోహన్‌రెడ్డిని హిందూ సమాజం నుంచి దూరం చేయాలనే కుట్రతోనే ప్రసాదంలో ఎలాంటి జంతు కొవ్వులు వాడలేదని స్పష్టంగా తేలినా, కావాలనే తప్పుడు ప్రచారాన్ని కొనసాగిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రాజకీయంగా రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.
హిందూ సమాజం పేరుతో మాట్లాడే బీజేపీ కూడా ఈ తప్పుడు ప్రచారాలను అడ్డుకోకుండా మౌనంగా ఉండటం ద్వారా హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా యూత్‌వింగ్ ప్రధాన కార్యదర్శి కోటి నరేష్‌కుమార్, ధర్మవరం నియోజకవర్గ కల్చరల్ విభాగం అధ్యక్షుడు షరాబ్ యోగానంద ఆచారి, బీసీ సెల్ అధ్యక్షుడు మందల నరసింహులు, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు చైతన్య, పోట్లమర్రి సర్పంచ్ అక్కిం దామోదర్, నాయకులు మందల నారాయణ, మందల హరి, కొంకా ప్రసాద్, గవ్వల రమణ, గవ్వల రమేష్, తలారి సురేష్, నాగభూషణ, కిరణ్ లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల తనిఖీ

### తహసిల్దార్ షేక్షావలి..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 31 :**
జిల్లా పరిపాలన అధికారి ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామసమీపంలో వెలసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి తహసిల్దార్ షేక్షావలి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 876 మంది విద్యార్థులకుగాను 804 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులకు స్వల్ప జ్వరం ఉన్నట్లు గుర్తించారు. వారికి అవసరమైన వైద్య సలహాలు అందించారు. 10వ తరగతి విద్యార్థులతో వారి విద్యా ప్రగతి,సంక్షేమంపై పరస్పర చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్ ప్రిన్సిపాల్ మైలారప్ప ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో సమావేశమైన తహసిల్దార్ షేక్షావలి
విద్యార్థులతో మాట్లాడుతున్న తహసిల్దార్ షేక్షావలి

# ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 31 :**
అమరాపురం మండలం బసవన్నపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఒకటవ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పండుటాకుల కళ్లలో ఆనందం నింపే విధంగా కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం చేపట్టింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో ప్రజా సర్వేలో మళ్ళీ కూటమికే 55 శాతం ప్రజలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మండల కన్వీనర్లు కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, క్లస్టర్ ప్రధాన కార్యదర్శులు నాగరాజు, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు హనుమంతు, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు, వి. అగ్రహారం పంచాయతీ కన్వీనర్ నవీన్ కుమార్,, టి. ఎన్. టి. యు. సి. మంజునాథ్,, బసవన్నపల్లి కన్వీనర్ చంద్ర నాయక్, రాజశేఖర్, పరమేశ్వర, సతీష్, దాసరి రవి, డీలర్ రంగస్వామి డీలర్ రంగప్ప, గౌడి రప్ప నాయకులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.


ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి నాయకులు


బసవనపల్లిలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి స్వాగతం పలికిన నాయకులు


బసవన్నపల్లిలో ఇంటింటా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి , నాయకులు



చిన్నతుంబళంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ నేత వీరేష్ గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు . బసలదొడ్డిలో పింఛన్లు అందజేస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## అవ్వాతాతలకు వరంగా నిలిచిన ఎన్టీఆర్ భరోసా ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 31 :**
పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పెద్దకడబూరు మండలంలో శనివారం అట్టహాసంగా జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించగా, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ స్వయంగా అవ్వాతాతలకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ బూత్ కమిటీ ఇన్‌చార్జ్ తలారి అంజీ, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ వృద్ధులు, వికలాంగులు, వితంతులకు పింఛన్లు అందజేశారు. బసలదొడ్డి గ్రామంలో మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నతుంబళంలో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న, టీడీపీ నాయకులు మాల శివ, చాకలి చంద్రశేఖర్, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, కంబదహాల్‌లో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ యువనేత మురళీ కృష్ణ, డీలర్ మల్ధకల్ అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. హెచ్. మురవణిలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ నాయకులు దుమ్మల శివ, జనార్ధన్, సొంటెన్న, రామలింగ అవ్వాతాతలకు పింఛన్లు అందించారు. చిన్నకడబూరులో ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, హనుమంతు, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, పెద్దయ్య, గంగులపాడులో ఎంపీడీవో ప్రభావతి దేవి, టీడీపీ నాయకులు సోమన్న, బాషా పింఛన్లు పంపిణీ చేశారు. కల్లుకుంట గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు దాసప్ప రెడ్డి, డీలర్ నరసప్ప, బాపులదొడ్డిలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, మేకడోణలో టీడీపీ నాయకులు రాఘవరెడ్డి, హజరత్ వలి, నౌలేకల్ లో టీడీపీ నాయకులు నరసింహులు, అయ్యప్ప, నగేష్, మానప్ప, రాజు, ముచ్చిగిరిలో టీడీపీ నాయకులు బెల్లం ఈరన్న, వెంకటేష్, రాముడు వృద్ధులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు నిజమైన వరం అని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల ద్వారానే చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏక్ హనుమంతు, చాకలి చంద్రశేఖర్, చంద్ర, డీలర్ ఆశన్న, టీడీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు నరవ దంపతులు



చిన్నకడబూరులో పింఛన్ అందజేస్తున్న ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు.
కంబదహాల్‌లో అవ్వాతాతలకు పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నేత మునెప్ప



గంగులపాడులో పింఛన్ అందజేస్తున్న ఎంపీడీవో ప్రభావతి దేవి



ఎస్సీ కాలనీలో సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు. బీసీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు. బాపులదొడ్డిలో సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నర్సిరెడ్డి.
జాలవాడిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న



శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

## అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ చౌడేశ్వరిదేవి 29వ జ్యోతి మహోత్సవం

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 31 :**
పెద్దకడబూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి 29వ జ్యోతి మహోత్సవం శనివారం తొగట వీరక్షత్రియ యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం, పట్టు వస్త్రాలను గ్రామ పురవీధుల గుండా ఉత్సవ ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో సమర్పించారు. ఉదయం ఆలయ అర్చకులు తోటప్పయ్య స్వామి గణపతి పూజ, క్షీరాభిషేకం, బిల్వార్చన, శతనామావళి, కుంకుమార్చన, మంగళహారతి తదితర ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి తుంగభద్ర నదీజలాన్ని మంగళ వాయిద్యాలు, కోలాటాలు, భజనలతో ఉత్సవ ఊరేగింపుగా తీసుకువచ్చి చౌడేశ్వరిదేవి అమ్మవారికి గంగాజలాభిషేకం చేశారు. జ్యోతి మహోత్సవం సందర్భంగా గ్రామంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వేకువజామున మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి జ్యోతిని మంగళ వాయిద్యాలు, భజనలతో పాటు విద్యుత్ దీపాలంకరణతో గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి చౌడేశ్వరిదేవి అమ్మవారికి మహా మంగళహారతితో మేలుకొలుపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



శ్రీ చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## తిమ్మమ్మ మర్రిమా, తిమ్మమ్మ మాంబా ఉత్సవాలు

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ..

**కదిరి (తెలుగోడు), జనవరి 31 :**
నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (తిమ్మమాంబ) ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ చేయవలసిన కార్యక్రమాలను చేయవలసిన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. మహాశివరాత్రి తిమ్మమాంబ ఉత్సవాలను కనీ విని ఎరుగని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని తెలియజేశారు

# ఎస్సీ కాలనీ ఒకటో వార్డు సమస్యలు పరిష్కరించండి

## మహిళలు రహదారి దిగ్బంధనం.. డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై ఆందోళన..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 31 :**
పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ ఒకటో వార్డులో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం అక్కడి మహిళలు రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కారణంగా రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకటో వార్డులో డ్రైనేజీ సరిగా లేక మురుగు నీరు నిల్వ ఉండడంతోపాటు అదే మురుగు నీరు తాగునీటి కులాయిల్లోకి చేరుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తాగునీటిని ఎలా వినియోగించుకోవాలని ప్రశ్నించారు. పలుమార్లు గ్రామ పంచాయతీకి, ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. డ్రైనేజీ సమస్యపై ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినా స్పందన లేదని, గ్రామ సర్పంచ్‌కు ఫోన్ చేసినా సమాధానం రాలేదని మహిళలు మండిపడ్డారు. కొందరు మురుగు నీరు బయటకు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం వల్లే ఈ సమస్య తీవ్రతరమైందని వారు తెలిపారు. సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. మహిళల ఆందోళనతో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే ఈ క్రమంలో పోలీసులకు, మహిళలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తరువాత ఎస్ఐ నిరంజన్ రెడ్డి, ఈఓఆర్డీ జయరాముడు, పంచాయతీ సెక్రెటరీ సాయితేజ డ్రైనేజీ, తాగునీటి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళనను విరమించారు. ఏదిఏమైనప్పటికీ ఎస్సీ కాలనీ ఒకటో వార్డులో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాలనీవాసులు కోరుతున్నారు.



రహదారులో బైఠాయించి ఆందోళన చేస్తున్న మహిళలు



పోలీసులతో వాగ్వివాదానికి దిగిన మహిళలు. సమస్యను పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీ సూచిస్తున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి



పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

## ఇంటింటికి పెన్షన్లు పంపిణీ

**కౌతాళం (తెలుగోడు), జనవరి 31 :**
కౌతాళం మండలం కేంద్రంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును, వారి బాగోగులు అడిగి తెలుసుకుని అనంతరం కొత్తగా మంజూరైన స్పౌస్ పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు , సొసైటీ డైరెక్టర్ కురువ వీరేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు , టిడిపి కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్ ,గిరి, ముకన్న,తెలుగు యువత నాయకులు గొట్టయ్య, నబీ, సుభాన్ బాషా, రేవన్న, తాయన్న, గురు తదితరులు పాల్గొన్నారు



పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు



బెంగళూరు బేకరీని ప్రారంభిస్తున్న ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ జి చెన్న బసప్ప ధని

## బెంగళూరు బేకరీ, స్వీట్ స్టాల్ ప్రారంభం

### ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ జి చెన్న బసప్ప ధని

**కౌతాళం (తెలుగోడు), జనవరి 31 :**
కౌతాళంలో సునీల్ బెంగళూరు బేకరీని ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ జి చెన్న బసప్ప ధని ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి శ్రీ మహా లక్ష్మి పూజలు చేసి నూతన బేకరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు సిద్దు, చిరంజీవి, మంజునాథ్ అబ్దుల్ రహమాన్ రఘురాం, షఫీ,పుగ్గి గోపాల్ నాగ, పాల్గొన్నారు.



బెంగళూరు బేకరీని ప్రారంభిస్తున్న దృశ్యం



బాధితుడిని పరామర్శిస్తునన మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పోన్నవోలు సాంబశివారెడ్డి

# అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు

**మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పోన్నవోలు సాంబశివారెడ్డి పరామర్శ..**

**అట్లూరు (తెలుగోడు), జనవరి 31 :**
అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలయ్యాయి. మండలంలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన కూలీ ఓబులం వెంకటయ్య( 60) శనివారం ఉదయం రైతు కూలీ పనికి చెరువు కట్టమీదకు వెళ్తుండగా ముళ్లపొదల్లోంచి అడవి పంది ఒక్కసారిగా వెంబడించి కరిచింది. దీంతో వెంకటయ్యకు గాయాలయ్యాయి. గమనించిన తోటి రైతులు కేకలు వేసి పందిని వెంబడించారు. ఓబులం వెంకటయ్యను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. రిమ్స్ లో వెంకటయ్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పోన్నవోలు సాంబశివారెడ్డి ఆయనను పరామర్శించారు. కొంత ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. సాంబశివారెడ్డి వెంట రఘురాం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు వ్యాఖ్యలు బాధాకరం

**టిడిపి నేత కొత్తపు మునిరెడ్డి..**

**అట్లూరు (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను టిడిపి నాయకులు కొత్తపు మునిరెడ్డి ఓ ప్రకటనలో ఖండించారు. ఒకప్పుడు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరిచి, సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు.



ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నా, అవి సంస్కారబద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలి. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజా జీవితంలో ఉన్న నాయకులకు ఏమాత్రం శోభించవు. ఇటువంటి వ్యాఖ్యలతో అంబటి రాంబాబు గారు తన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బయటపెట్టుకున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ దౌర్భాగ్యమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలి. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో అయినా రాజకీయ హద్దులు, సంస్కారాలు పాటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

# పెన్షన్లు పంపిణీ

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఫిబ్రవరి నెలకు సంబంధించిన పెన్షన్లను ప్రభుత్వం ఒకరోజు ముందుగానే శనివారం రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా, బద్వేల్ 29వ వార్డు కుమ్మరి కొట్టాలు పరిధిలో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. అవ్వతాతలు, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**డీసీసీబి చైర్మన్ మంచూరు ..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 31 :**
బద్వేల్ పట్టణంలో శనివారం ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ పట్టణంలోని 25, 26 వార్డు బావ నారాయణ నగర్ 25 వ వార్డు టిడిపి కౌన్సిలర్ నాగిరెడ్డి శివమ్మ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదల ముఖంలో నవ్వు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక



పెన్షన్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు

భరోసా ఉండేలా పింఛన్లను పెంచినట్లు, ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకున్నారని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాస రెడ్డి,మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, బద్వేల్ మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ అశోకరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజులపల్లి శంకర్ రెడ్డి,విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు, బోవిళ్ళ అబ్బి రెడ్డి గారినరసింహారెడ్డి, నవీన్ రెడ్డి, నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, మీరయ్య సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు

# దువ్వూరులో పెన్షన్ల పంపిణీ

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 31 :**
పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తోందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శెట్టి నాగరాజు యాదవ్, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు లు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు మండల కేంద్రంలోని టీచర్ కాలనీలో, 5, 6 క్లస్టర్ ల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల



పెన్షన్లు పంపిణీ చేస్తున్న నాయకులు



పెన్షన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సాధారణంగా ప్రతి నెలా ఒకటో తారీఖున పెన్షన్ల పంపిణీ జరుగుతుంది. అయితే, ఈసారి ఒకటో తేదీ ఆదివారం (సెలవు దినం) కావడంతో, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక రోజు ముందే అంటే శనివారమే పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది.సెలవు రోజు వచ్చినప్పటికీ, లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్ అందాలన్న తపనతో ముందస్తుగా పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.” అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






కోన ఉప్పలపాడు గ్రామంలో కాల్వ పరిశుభ్రతను పరిశీలిస్తున్న డిపిటి ఎంపీటీవో శశికళ. ప్రజలకు అవగాహన కలిగిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ. సర్పంచ్ రామలక్ష్మమ్మ.

# ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

**డిప్యూటీ ఎంపీటీవో.శశికళ..**

**యాడికి (తెలుగోడు), జనవరి 31 :**
యాడికి మండల పరిది లోని యాడికి కోన ఉప్పలపాడు గ్రామాలలో శనివారం ఇంటింటి చెత్త సేకరణ పరిశుభ్రత పై డిప్యూటీ ఎంపీడీవో శశికళ పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించాడు. ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తూ పరిశీలించారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా వేసున్న వాటిని పరిశీలించాడు సిబ్బందికి వాటిని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి వేరు వేరుగా వేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు తడిచెత్త, పొడిచెత్త వేరు వెయ్యడం వల్ల చెత్త నుండి సంపద




కోల ఉప్పలపాడు గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ



యాడికిలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ

తయారీ కేంద్రాన్ని తకలించి వాటి వలన ఎరువులు తయారుచేసి వాటిని రైతులకు అమ్ముతామన్నారు. దీనివల్ల పంచాయితీకి ఆదాయ వస్తుందని తెలిపారు. గ్రామంలో మురికి
కాలవలు శుభ్రపరిచి బీజింగ్ పౌడర్ వేయించి పరిశుభ్రం పాటించాలని సిబ్బందికి ప్రజలకు అవగాహన కలిగించారు. అనంతరం కూడా ఉప్పలపాడు గ్రామంలో చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ. కోన ఉప్పలపాడు కార్యదర్శి రామిరెడ్డి తోపాటు సర్పంచ్ రామలక్ష్మమ్మ. నాయకుడు రామాంజనేయులు పంచాయతీ. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

**డీపీఎంఓ రామచంద్ర..**

**యాడికి (తెలుగోడు), జనవరి 31 :**
యాడికి మండల పరిధిలోని రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పచ్చర్ల మేకల పల్లి గ్రామంలో కుష్టువ్యాధి నిర్మూలనపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం కుష్టువ్యాధి నిర్మూలన స్పర్శపై ప్రజలకు అవగాహన కార్యక్రమం రాయల చెరువు వైద్య అధికారి దేవరాజన్. డిపిఎమ్ఓ రామచంద్ర నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, కాళ్ళకు చెప్పులు జారిపోవటం, చేతులతో వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోవటం కుష్టు వ్యాధి లక్షణాలు అన్నారు. కుష్టు వ్యాధి ఎలా సంక్రమిస్తుంది.. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. వైద్యసేవలపై ప్రజలకు వివరించారు . అనంతరం ఈ గ్రామంలో ఉన్నటువంటి




పచ్చారు మేకల పల్లి గ్రామంలో కుష్టు వ్యాధి నిర్మూలలపై ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్న డాక్టర్ దేవరాజన్ డిపిఎమ్ఓ రామచంద్ర



కుష్టువ్యాధి అనుమానితులకు లేప్రసి ఎంసి ఆర్ చెప్పులు అందిస్తున్న డాక్టర్ దేవరాజన్. డిపిఎమ్ఓ రామచంద్ర

అనుమానం ఉన్న వృత్తులకు లెప్రసి ఎం సి ఆర్ చెప్పులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవ రాజన్. డిపిఎమ్ఓ పి రామచంద్ర. పి హెచ్ ఎన్ గంగా దేవి. కవిత. ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



తిరుపాలయ్యకు నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

# రిటైర్డ్ హెడ్మాస్టర్ మృతదేహానికి నివాళులు

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 31 :**
బద్వేలు మున్సిపాలిటీ 28వ వార్డు చెన్నంపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ గుర్రాల తిరుపాలయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ మరణ వార్త విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి వారి నివాస గృహం వద్దకు వెళ్లి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది నిరక్షరాశులను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట టిడిపి నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, బద్వేల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, జయరామిరెడ్డి, క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాస రెడ్డి, డిష్ ప్రతాప్, అశోక్ రాజు, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బోవిల్ల.రామచంద్రారెడ్డిని పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు

# టిడిపి నాయకుడికి పరామర్శ

**డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 31 :**
అట్లూరు గ్రామ టిడిపి నాయకుడు బోవిల్ల.రామచంద్రారెడ్డి ఇటీవల స్కూటర్ ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి రామచంద్రారెడ్డిని కలసి పరమర్శించి, ధైర్యం చెప్పారు. అతి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఆయన వెంట మండల క్రియాశీల నాయకుల ఆరవ శ్రీనివాసులురెడ్డి, మండల ఎంపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల అబ్బిరెడ్డిగారి నరసింహారెడ్డి, ఎంపీటీసీ చిన్న, బోవిల్ల లక్ష్మీనరసారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, దేవర వెంకటేష్, అట్లూరుసంజీవ్, మట్లి ఈశ్వర్ రెడ్డి, కాసల టైలర్ ఐవారయ్య, అట్లూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




బోవిల్ల.రామచంద్రారెడ్డిని పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు

# అంబటి రాంబాబుపై దాడికి ఖండన

**వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శ వంకెల పెద్ద పోలిరెడ్డి..**

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 31 :**
మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రంలో చంద్రబాబు పాలన పిచ్చి తుగ్లక్ పాలన లా కొనసాగుతుందని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం పైన, మాజీ సీఎం వైఎస్ జగన్ పైన అసత్య ఆరోపణలు చేస్తూ, చివరకు దేవదేవుడి ప్రసాదం కల్తీ జరిగింది అని అనైతిక రాజకీయం చేసి, తిరుమల లడ్డు తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ, చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైనా ఎన్ డి ఆర్ ఐ,సుప్రీం కోర్టు తేల్చి చెప్పడం తో. దీంతో దిక్కుతోచని స్థితిలో,డైవర్ట్ రాజకీయంలో భాగంగా దాడులకు పాల్పడుతున్నారు. చేసిన అసత్య ఆరోపణలకు రాష్ట్ర, దేశ ప్రజలకు



కనీసం క్షమాపణ కూడా చెప్పకుండా, మళ్లీ అదే అసత్యాలతో ఎదురు దాడి చేస్తున్నారు. ఇంకా మరింత దిగజారి రాష్ట్రంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వైయస్ జగన్ తో పాటు, టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో, అవే పచ్చి అబద్దాలతో ఫ్లెక్సీలు పెట్టించడం ఏంత వరకు సబబు. వాటి గురించి మా పార్టీ నాయకులు అభ్యంతరం తెలిపితే మా నాయకుల, మరియు ఇండ్లపై దాడులకు దిగి హత్యప్రయత్నం చేస్తారా??? ఫ్లెక్సీలు పెట్టిన వారిపై కాకుండా మా పార్టీ వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం అత్యంత హేయం. చంద్రబాబుకు మరియు కూటమి ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించమని గుంటూరు శివారులోని గోరంట్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు పూజలు చేస్తే,మీ కిరాయి రౌడీలతో ఆయన ఇంటిపై కర్రలు, మారణాయుధలతో దాడి చేసి, హత్యయత్నం చేస్తారా?? రాష్ట్రంలో ఏనాడు ఇంత దారుణమైన పాలన చూడలేదు. ఇది ప్రజాస్వామ్య పాలన? లేక అటవీక రాజ్యమా? ఉద్వేశపూర్వకంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలని కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుంది దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా ఈ కూటమి ప్రభుత్వం పాలన కొనసాగితే, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.

# ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ

**టిడిపి నేత జి చెన్న బసప్ప ధని**

**కౌతాళం (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి మంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు తిక్క రెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం మండలం కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి చెన్న బసప్ప ధని , సచివాలయం సిబ్బంది రాజ్ కుమార్ సార్ చిరంజీవి, కోడిగుడ్ల రామాంజనేయులు రఘురాం,నాగప్ప తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# సీఎం సహాయనిధి ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం

**ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్.**

**ఉదయగిరి/కొండాపురం (తెలుగోడు), జనవరి 31 :**
కొండాపురం మండలం గానుగపెంట గ్రామానికి చెందిన ఘట్టమనేని వెంకటేశ్వర్లు ఇటీవల తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం అందించుకోవడం కష్టంగా మారిన పరిస్థితుల్లో, ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహాయం కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో సీఎం సహాయనిధి ద్వారా రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా అందజేసి, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం,తెలుగుదేశం పార్టీ పూర్తిగా అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్నా తమ పార్టీ నాయకత్వం ఎల్లవేళలా తోడుగా నిలుస్తుందని, ప్రజాసేవే లక్ష్యంగా తమ సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు, అలికి మధు, టెలికం అడ్వైజరీ మెంబర్ తాటికొండ అనూష తదితరు మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న నేతలు

# కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్థిక సహాయం..**

ఉదయగిరి/దుత్తలూరు జనవరి 31
దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కోల శీనయ్య గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతూ శనివారం నాడు అనగా 31 జనవరి 2026న దురదృష్టవశాత్తూ స్వర్గస్తులయ్యారు. ఈ విషయమును మండల అధ్యక్షుడు ఉండేల గురువారెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ద్వారా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున మట్టి ఖర్చులకు కొరకు రూ.10 వేల రూపాయలను తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలని సూచించారు. ఈ సహాయాన్ని దుత్తలూరు మండల అధ్యక్షుడు గురువారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు వెంగళరెడ్డి , బూత్ ఇంచార్జ్ కోల నాగమణి చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేసి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని, కష్టకాలంలో తోడుగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కాలువల్లో డబ్బులు పారిస్తున్న కూటమి

మంత్రిగారి మాటలకు అర్థాలు వేరు, మల్యాల నుంచి కుప్పంకు నీళ్లు పారిస్తామంటున్న మాట వెనుక మర్మం, 600 కిలోమీటర్లు నీళ్లు తీసుకుపోతామే గాని పంట పొలాలకు నీళ్లు ఇవ్వమని దాని అర్థం. 3850 కోట్లు ఖర్చు చేశామే కానీ 3850 క్యూసెక్కుల నీళ్లు తెస్తామని కాదు.

నేడు మరలా అనంతపురం జిల్లాపై ఉన్న ఎనలేని ప్రేమతో, నిజాలు మర్చిపోయి, రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా అనంతపురం జిల్లాకు ఎలాంటి ప్రయోజనం లేదని మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి. అంటే ముఖ్యమంత్రి గారితో పాటు ఆర్థిక మంత్రిగారు కూడా తెలంగాణ ముఖ్యమంత్రికి మాట ఇచ్చినట్లు తేటతెల్లం చేశారు



శ్రీశైలం నీటిమట్టం 800 అడుగుల నుండి రాయలసీమ ఎత్తిపోతల ద్వారా రోజుకు మూడు టీఎంసీల ప్రకారం 40 రోజులలో 120 టీఎంసీలు నీటిని ఎత్తిపోయడం వల్ల గండికోట రిజర్వాయర్ నింపి,గాలేరు-నగరి ద్వారా హంద్రీ-నీవా లోకి నీరు పోయడం ద్వారా హంద్రీ-నీవా గుండా చిత్తూరు, కడప జిల్లాలకు వెళుతున్న నీటిని ఆదా చేసి,కడప జిల్లాలో అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టు అభివృద్ధిచేసి, హంద్రీ-నీవా నీరు కేవలం కర్నూలు, అనంతపురం జిల్లాలకే పరిమితం కావడంవల్ల అదనంగా అనంతపురం జిల్లాలో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఇది అనంతపురం జిల్లా ప్రయోజనం కాదా? దీనిపై చర్చించడానికి ఆర్థిక మంత్రి సిద్ధమా?ఏమాత్రం అవగాహన లేకుండా ఒక మంత్రి రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టి మాట్లాడడం మంచిది కాదు.

ఆర్థిక మంత్రికి తన సొంత నియోజకవర్గంలోనే 45 సంవత్సరాల క్రితం పెన్నానదిపై 11.5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అనే సముద్రం, చెరువుగా మారిపోయిన విషయం కనబడదు. నాసిరకం నిర్మాణం వల్ల కేవలం 5.3 టిఎంసిల నీటిని మాత్రమే నిలబెట్టడం జరుగుతున్నదని,4.5 టిఎంసిలలు నింపగానే లీక్ అవుతున్నదనచన సంగతి మంత్రి గారికి పట్టదు.

అంతేకాకుండా 5.3 ఎమ్ఎ లు నింపగానే ఎగువ భాగంలో గల రైతుల భూములు మునిగి పోతున్నాయని వాటికి నష్ట పరిహారం చెల్లించనందున, నీరంతా నదిలోకి వదిలేయాల్సిన పరిస్తితి. అందులకు తక్షణం తగినంత భూమిని సేకరించాలి, అందులకు తగినన్ని నిధులు కేటాయించాలి,ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ఉపయోగించి లీకేజీని అరికట్టి 11.5 టీఎంసీలను నిలబెట్టాలి.

పీఏబీఆర్ ప్రాజెక్టుకు ధర్మవరం, యాడికి,కుడి, ఎడమ కాలువలు ఉన్నాయని ఒక్కొక్క కాలవ కింద 50 వేల ఎకరాలు సాగు ఉన్నదని తెలియదా? తెలిసి ఉంటే యాడికి కాలువ ప్రారంభానికే నోచుకోలేదు దాని పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించాలే కానీ, ఊకదంపుడు అబద్దాలతో ఊగిపోవాల్సిన అవసరం లేదు. దీని పట్ల శ్రద్ధ లేదు కానీ, రాయదుర్గం,కళ్యాణదుర్గం ప్రజా ప్రతినిధులు హంద్రీ-నీవా నుండి బీటీపీకి,రాప్తాడు ప్రజా ప్రతినిధి పేరూరు డ్యామ్ కి,ఆర్థిక మంత్రి గారు డ్రిప్ ఇరిగేషన్ కు,కుప్పం నుండి కళ్యాణ్ డ్యామ్ కి ముఖ్యమంత్రి గారు వందల కోట్లు ఖర్చు చేసి కాలువలు త్రవ్వి,నీటిని తీసుకు కోవడం మంచిదే, కానీ వీటన్నిటికీ నీరు ఎక్కడ నుండి వస్తుందో మాత్రం చెప్పరు.

దీనిని బట్టి కూటమి ప్రభుత్వం కాలువలలో డబ్బులు పారిస్తుందే తప్ప నీరు పారించదని అర్థమవుతుంది. కాబట్టి అనంతపురం జిల్లా రైతులు,ప్రజలు ,మేధావులు ఏకమై ఏ బి ఆర్ సంరక్షణ, విస్తరణ కోసం,కృష్ణ వరద కాలం 50 రోజులలో 120 టీఎంసీలు కరువు పీతత రాయలసీమకు మళ్లించే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి.

తుంగభద్ర నుండి - హెచ్ఎల్సి శ్రీశైలం నుండి హంద్రీ-నీవా, సహజ సిద్ధమైన పెన్నా నది. లాంటి మూడు వనరులు కలిగిన ఏకైక రిజర్వాయర్ గాూదీ=.ఇందులో పూర్తి సామర్థ్యం నీళ్లు నిలబెట్ట గలిగితే అనంతపురం జిల్లా మధ్యలో సముద్రం ఉన్నట్లే. తన కళ్ళ ముందు ఉన్న వనరులను నిర్లక్ష్యం చేస్తూ, అనంతపురం జిల్లాను రక్షించే ఆపద్బాంధవులలాగా అబద్ధాలు మాట్లాడితే చరిత్ర క్షమించదు. అందుకే వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టండి.

**- కె.వి.రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.**

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**పేదల ఇంటికి పింఛన్.. ఆదిమూర్తిపురంలో పంపిణీ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..**

**ఉదయగిరి/కొండాపురం (తెలుగోడు), జనవరి 31 :**
కొండాపురం మండలం ఆదిమూర్తిపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ,సామాజిక పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచి అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వితంతు పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు, కళాకారుల పింఛన్లు, అనారోగ్య బాధితులకు సంబంధించిన పింఛన్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. పింఛన్ పొందిన లబ్ధిదారులు ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి ముందస్తుగా పింఛన్ పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి చాటిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు, టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ తాటికొండ అనూష, పోలినేని రమేష్, దాసరి అశోక్ చౌదరి, అలికి మధు, తదితర మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ . గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సురేష్

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**యువనేత మారినేని రామకృష్ణ ..**

**ఉదయగిరి/వరికుంటపాడు(తెలుగోడు), జనవరి 31 :**
వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామం (స్వగ్రామం)లో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నేత మారినేని రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పథకా న్ని ప్రవేశపెట్టినటువంటి ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని అన్నారు. నాటి నుంచి నేటి వరకు పెన్షన్



పెన్షన్లు పంపిణీ చేస్తున్న యువనేత మారినేని రామకృష్ణ



పెన్షన్లు పంపిణీ చేస్తున్న యువనేత మారినేని రామకృష్ణ

అంచలంచలుగా పెన్షన్ నగదు పెంచినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, అనారోగ్య సమస్యలతో మంచం మీద ఉండే వారికి 15 వేల రూపాయలు, వివిధ కులవృత్తులు వారికి పెన్షన్ నగదు అందించే విధంగా సంస్కరణాలు తీసుకొని రావడమే కాకుండా భర్త మరణించినట్లయితే మరుసటి నెలలో భార్యకు పెన్షన్ వచ్చే విధంగా చట్టం చేసి అందిస్తున్నటువంటి ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని కొనియాడారు. అన్ని వర్గాల పెన్షన్ దారులకు ఒకటో తారీఖున అందిస్తూ ఒకటో తారీకు ఆదివారం వస్తుంటే ఒకరోజు ముందుగానే పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది ద్వారా అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తున్నటువంటి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వమని తెలిపారు. పెన్షన్ తీసుకుంటున్న టువంటి లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి సుదర్శన్, తుమ్మలపల్లి తిరుపాల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వాసవి మాత విగ్రహావిష్కరణ చేస్తున్న మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# శ్రీ వాసవీమాత విగ్రహావిష్కరణ

**రూ.60 లక్షల వ్యయంతో వాసవిమాత మండపం**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31:**
పట్టణ శివారులో కడప రహదారిలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి మాత విగ్రహ ప్రతిష్టను శనివారం అనంతపురం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు టీజీ భారత్, తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి విగ్రహ ఆవిష్కరణ గావించారు. తాడిపత్రి పట్టణాన్ని టెంపుల్ సిటీగా మార్చాలన్న ధ్యేయంతో మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పట్టణ శివారు ప్రాంతాల్లో దేవతల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే అనంతపురం రోడ్డులో ప్రత్యేక ఆకర్షణగా ధ్యాన శివుని విగ్రహాన్ని సుందరంగా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కడప రహదారిలో శ్రీ వాసవిమాత విగ్రహ మండపాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాదాపు 60 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ వాసవి మాత విగ్రహం మండపాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

# శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి

**కనేకల్ (తెలుగోడు), జనవరి 31:**
పదవీ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని వక్తలు కొని ఆడారు హెచ్.ఎల్.సి సబ్ డివిజన్ జల వనరుల శాఖలో పనిచేస్తున్న లస్కర్ కే రాజు పదవి విరమణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎల్ సి డిపార్ట్మెంట్ అధికారులు లస్కర్ రాజు అతని సతీమణిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ. రాజు తన ఉద్యోగ బాధ్యతలను దైవంగా భావించి నిరంతరం రైతులతో మమేకమై రైతులకు కావలసిన అందించడంలో కృషి చేశారన్నారు. నిత్యం ఎండ, వానలు, వరదలు అని లెక్క చేయకుండా వృత్తినే దైవంగా భావించి తన సేవా కాలమంతటా కాలువలు మరియు నీటి మార్గాల ద్వారా నీటి పంపిణీ పర్యవేక్షణ, గేట్లు మరియు రెగ్యులేటర్ల నిర్వాహణ బాధ్యతతో నిర్వహించారు. తన వంతు భాద్యతాయుతంగా శాఖా లో ప్రభుత్వ ఆదేశాలు కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహిస్తూ ఆయకట్టు రైతుల పంటలకు జీవం పోసే నీటి ప్రవాహం క్రమంగా ఉండేలా ఆయన నిజాయితి క్రమశిక్షణతో నిరంతర కృచేశారు. అతను చేసిన సేవలకు కనేకల్ మండలం ప్రజలందరూ అతనిని అతని సతీమణి లక్ష్మీదేవిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసిన మల్లెల మోసే అతని భార్య సైతం శనివారం పదవి విరమణ గావించారు. ప్రభుత్వం ఉద్యోగం నిర్వహించే ప్రతి ఉద్యోగి సమయంలో పదివి విరమణ



పదవీ విరమణచేసిన ఉపాధ్యాయుడు మల్లెల మోసేస్‌ను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు



పదవివీ విరమణ పొందిన హెచ్.ఎల్.సి అధికారి రాజు

చేయాల్సిందేనని ఇది బాధాకరమైనప్పటికీ తప్పని అన్నారు. ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హెచ్ ఎల్ సి డిపార్ట్మెంట్ అధికారులు తెలుగుదేశం నాయకులు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా అభినందించి సన్మానించారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు రహదారికి దూరంగా ఏర్పాటు చేయండి

**విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు.. ఎమ్మార్పీఎస్ నాయకులు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 31:**
విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు రహదారికి దూరంగా ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యాడికి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో శనివారం యాడికి కోన రోడ్డులోని విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ అధికారులకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు నాయకులు వినతిపత్రం అందజేశారు. యాడికి ఎస్సీ కాలనీ , కోనకు వెళ్లే రోడ్డు పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. పుణ్యక్షేత్రమైన కోన రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి ఈ రహదారిపైనే వెళ్లాలని , నిత్యం కళాశాల పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని , వరిగడ్డి ట్రాక్టర్లు ఎదురుగా వాహనం వచ్చినప్పుడు రోడ్డు కిందకు దిగితే ట్రాన్స్ఫారం తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉందని , ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే దానికన్నా ముందస్తు చర్యలు



కోన రోడ్డులో పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారాలు



విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు.

తీసుకుంటే మంచిదిని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. పిన్నేపల్లెకు గ్రామానికి వెళ్లే రహదారి మలుపులో ఇక్కడ రోడ్డు పక్కన ఒక ట్రాన్స్ఫారం ఉంది. ఈ రెండు ట్రాన్స్ఫారలతో పాటు యాడికి మండల వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే ట్రాన్స్ఫారలు గుర్తించి జనావాసాలకు దూరంగా మార్చాలని వారు కోరారు. సమస్యలను పరిగణలోకి తీసుకొని ఉన్నతాధికారుల ద్వారా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుంట్ల బాలు , సూర్యనారాయణ , జై చంద్ర. చిన్న యేసు తదితరులు ఉన్నారు.



డివైఈవో మల్లారెడ్డి పదవీ విరమణ సన్మాన సభలో మాట్లాడుతున్న డీఈవో ప్రసాద్ బాబు, ఎస్ఎస్ఏ ఏపిసి శైలజ. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం విశ్రాంతి ఈఓ కెఎస్ రామారావు, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున

# క్రమశిక్షణకు మారుపేరు డివైఈఓ మల్లారెడ్డి

## ఆదర్శమూర్తి.. వృత్తి ధర్మంలో రాజీలేని వ్యక్తి.. డివైఈవో మల్లారెడ్డి పదవీ విరమణ సన్మానం... ప్రత్యేక రథంలో మల్లారెడ్డి దంపతులను సాగనంపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 31 :**

ఆదర్శమూర్తి... వృత్తి ధర్మంలో రాజీలేని వ్యక్తి.. క్రమశిక్షణకు మారుపేరు.. ఎంతోమంది ఉపాధ్యాయుల మనసుల్లో నిలిచిన వ్యక్తి డివైఈవో,బెళుగుప్ప మండల విద్యాశాఖ అధికారి 1 మల్లారెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం మండల కేంద్రమైన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ 2 హరికృష్ణ అధ్యక్షతన కనీ వినీ ఎరుగని రీతిలో డివైఈవో మల్లారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఎస్-ఎస్ఏ పిఎసి శైలజ, అనంతపురం డివిజన్ డివైఈవో శ్రీనివాసరావు, యస్ఐ శివ,విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం విశ్రాంతి ఈవో కె ఎస్ రామారావు, ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు. మొదట పదవీ విరమణ సన్మాన గ్రహీత పాటిల్ మల్లారెడ్డి అతిథులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మల్లారెడ్డి కి తల్లి గారైన సుశీలమ్మ కు పూలమాలలు వేసి మల్లారెడ్డి పాదాభివందనం చేసిన అనంతరం సభను కొనసాగించారు. అతిథులు డిఇఓ ప్రసాద్ బాబు, ఎస్ఎస్ఏ పిఎసి శైలజ, డివైఈవో శ్రీనివాసరావు, యస్ఐ శివ, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం విశ్రాంతి ఈవో కె ఎస్ రామారావు, ఎంపీపీ పెద్దన్న, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ బెళుగుప్ప మండలంలోని యర్రగుడి గ్రామంలో జన్మించిన మల్లారెడ్డి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థుల్లో విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పించిన గురువుగా, తోటి ఉపాధ్యాయులకు వృత్తి ధర్మంలో భాగంగా సూచనలు సలహాలను అందిస్తూ మన్ననలు పొందాడన్నారు. అనంతరం బెళుగుప్ప మండలం విద్యాశాఖ అధికారి 1 గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల విధులలో మెరుగైన పనితీరును తీసుకువచ్చారు. ఉద్యోగ జీవితంలో ఎక్కడా రాజీలేని విధంగా విధులను నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందాడన్నారు. ఎంతోమంది విద్యార్థులను ప్రోత్సహించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. గత సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులను అధిక మార్కులు సాధించేలా ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 550 మార్కులకు పైగా సాధించిన ఐదు మంది విద్యార్థులను బెంగళూరు నుండి హైదరాబాదుకు విమాన ప్రయాణం చేయించి ప్రోత్సాహకుడిగా విద్యార్థుల్లో నిలిచారన్నారు. మల్లారెడ్డి ఆ విధంగా విధులను నిర్వహించడంతోనే నేడు ఇంత ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించుకుంటున్నారన్నారు. కొన్ని సందర్భాలలో ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలను కూడా ఉన్నతంగా నిర్వహించారన్నారు. అందులో భాగంగానే ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉత్తమ ఎంఈఓ, ఉత్తమ డివైఈవో గా అవార్డులను పొందారన్నారు. బెళుగుప్ప మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను టీడీపీ నాయకులు మల్లికార్జున పెద్ద తిప్పయ్యల సహకారంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే బూదిగుమ్మ బ్రిడ్జి నిర్మాణానికి 100 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి" బడి రుణం తీర్చుకుందాం" అంటూ పూర్వ విద్యార్థుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, మల్లారెడ్డి తో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. పలువురు టీచర్లు మల్లారెడ్డి పై కవిత్వాలు, పద్యాలు పాడారు. పదవీ విరమణ సన్మాన గ్రహీత మల్లారెడ్డి మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచి నేడు పదవీ విరమణ పొందే రోజు వరకు తన ఉద్యోగానికి న్యాయం చేశానని గుర్తు చేశారు. ఎక్కడ పనిచేసిన అక్కడి వాళ్ళతో మమేకమై, వారికి సూచనలు సలహాలను అందించి సమన్వయంతో, అందరి సహకారంతో ఉన్నతంగా విధులు నిర్వహించానని గుర్తు చేశారు మీ అందరి అభిమానానికి కృతజ్ఞతలన్నారు. చివరి గా పదవీ విరమణ సన్మాన గ్రహీత మల్లారెడ్డి, భార్య సునందమ్మ దంపతులకు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పూలమాలలు వేసి, మెమెంటోలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. సాయంత్రం పదవీ విరమణ సన్మాన గ్రహీత మల్లారెడ్డి, తల్లి సుశీలమ్మ, భార్య సునందమ్మ లను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సాగనంపారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రసాద్ బాబు, ఎస్ ఎస్ సి ఎ ఏపీసి శైలజ , అనంతపురం డివైఈవో శ్రీనివాసరావు, ఎస్సై శివ, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం విశ్రాంతి ఈవో కేఎస్ రామారావు, ఎంపీపీ పెద్దన్న, టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున, వైస్ ఎంపీపీ పుష్పావతి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, వివిధ మండలాలకు చెందిన ఎంఈఓ లు, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు గోపాల్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, సన్ రైజర్స్ పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, శ్రీనివాస విద్యానికేతన్ ఉపాధ్యాయ బృందం, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన డివైఈవో మల్లారెడ్డి, తల్లి సుశీలమ్మ, భార్య సునందను ప్రత్యేక రథంలో ఊరేగిస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు గ్రామస్తులు. సన్మానిస్తున్న పోలీసు అధికారులు



తల్లి సుశీలమ్మకు పాదాభివందనం చేస్తున్న మల్లారెడ్డి. తన గురువు మల్లారెడ్డికి పాదాభివందనం చేసిన టిడిపి జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య



పదవీ విరమణ పొందిన డివైఈవో మల్లారెడ్డిని సన్మానిస్తున్న పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



యాడికి రైతు సంఘం నూతన మండల కమిటీ

# రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

## మండల అధ్యక్షులుగా చిట్టెం రెడ్డి రంగారెడ్డి ఉపాధ్యక్షులుగా హనుమంత రామ చౌదరి

**యాడికి (తెలుగోడు), జనవరి 31 :**

యాడికి మండలం రైతు సంఘం నూతన మం మండల కమిటీని శనివారం సిపిఐ సీనియర్ నాయకులు వీకే ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ సిపిఐ నాయకుడు రఫీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి శ్రీరాములు ఓబిరెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య సమక్షంలో రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. శనివారం మండలంలోని వేములపాడు గ్రామంలో వి కే వారి నివాసంలో రైతు సంఘం మండల అధ్యక్షుడిగా చిట్టెం రెడ్డి రంగారెడ్డి, ఉపాధ్యక్షుని గా హనుమంతరామ చౌదరిని సెక్రెటరీ గా రామ సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఆదినారాయణ రెడ్డి రైతు సంఘం సభ్యులుగా హాజీవలి, ఇబ్రహీం ,చిన్నపుల్లారెడ్డి పెద్ద కుల్లాయి రెడ్డి పెద్ద పుల్లారెడ్డి ఆవుల ప్రసాద్ మారుతి ప్రసాద్ మల్లికార్జున విశ్వనాథ్, గిరి ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా చిట్టెం రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు,



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగిస్తున్న సీఐ శ్రీనివాసులు

# చట్టాల గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## సీ ఐ శ్రీనివాసులు.

**యాడికి (తెలుగోడు), జనవరి 31 :**

విద్యార్థులు విద్యభ్యాసం , సమాజ సేవతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని యాడికి సీఐ విద్యార్థులకు సూచించారు. శనివారం ప్రైవేటు విజన్ పాఠశాల విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి, విద్యార్థులు తమరి స్థాయికి రావాలంటే ఏం చేయాలి, ఇక్కడ పోలీస్ స్టేషన్లో ఏ ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు, దొంగలను ఎలా పట్టుకుంటారు, విద్యార్థులు జీవితంలో ఎలా ఉండాలి అనే ప్రశ్నలకు సీఐ శ్రీనివాసులు సమాధానం ఇచ్చారు. విద్యార్థి దశ నుంచి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణను కలిగి ఉండాలని ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకూడదని ఒక ప్రణాళిక బద్ధంగా జీవితాన్ని మలుచుకోవాలని తల్లిదండ్రులకు ఎలాంటి చెడ్డ పేరు తీసుకురాకూడదని జీవితంలో కష్టపడి మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. కేసు ఫైల్స్ గురించి చట్టాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. . ఈ సందర్భంగా విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ తమ ఉపాధ్యాయ సిబ్బందితో సీ ఐ శ్రీనివాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అంబరాన్నంటిన అశ్వర్థం మాఘమాస బ్రహ్మోత్సవాలు

## రెండవ వారం ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులను ఉత్తేజ పరిచిన జేసీ ప్రభాకర్ రెడ్డి ..

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**

పెద్దపప్పూరు మండలం అశ్వర్థంలో శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి, శ్రీ చక్ర భీమలింగేశ్వరస్వామి మాఘమాసం రెండవ వారం బ్రహ్మోత్సవాలు అంబరాన్ని తాకుతున్నాయి. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో రెండవ వారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి దగ్గర ఉండి చిన్నారులను ఉత్తేజ పరిచారు. అనంతరం ఏర్పాట్లు తదితర వాటిపై ఛైర్మన్ శంకర్ రెడ్డి, ఈఓ సుబ్రమణ్యం అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు



అశ్వర్థంలో చిన్నారుల సంస్కృతిక కార్యక్రమం



అశ్వర్థం బ్రహ్మోత్సవాల ఏర్పాటులను పర్యవేక్షిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

# మహిళలకు తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు పంపిణీ

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 31 :**

పట్టణంలో నిరుపేద మహిళలకు తోపుడు బండ్లు, రజక మహిళలలకు ఇస్త్రీ పెట్టెలను విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్ రెడ్డిలు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక విఆర్ కార్యాలయంలో శనివారం నిరుపేద మహిళలకు లక్ష రూపాయలు విలువ చేసే ఐదు తోపుడుబండ్లు, నిరుపేద రజకుల మహిళలకు నలభై వేల రూపాయలు విలువచేసే 20 ఇస్త్రీ పెట్టెలు ఉచితంగా అందజేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ మహిళలు చైతన్యమూర్తులు కావాలనేది తమ ఆశయమని, నిరుపేదలు ఆశావాద దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. తాడిపత్రి పట్టణంలో ప్రతి వార్డులో ఏదో రూపంగా విడతల వారీగా తమ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పొలిటికల్ నాయకుడు గజ్జల రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి , నాగేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు అందజేస్తున్న దృశ్యం



ఎస్పీ నుండి అవార్డు అందుకుంటున్న కనేకల్ ఎస్సై నాగమధు

# కనేకల్ ఎస్ఐ నాగమధుకు జిల్లా ఎస్పీ అవార్డు

**కనేకల్ (తెలుగోడు), జనవరి 31 :**

రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనేకల్ మండలంలో రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా, అత్యంత ప్రభావవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన కనేకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగమదు ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రజా కూడళ్లలో హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు ఎస్సై నాగ మధు సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగమదు కు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రోడ్డు భద్రతపై నిరంతరం ప్రజలను చైతన్యవంతులుగా మార్చడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలకు కనేకల్ ప్రజల సహకారం అమోఘం

## రోడ్డు భద్రత మాసోత్సవాలు ముగింపు.. సీఐ వెంకటరమణ..

**కనేకల్ (తెలుగోడు), జనవరి 31 :**

రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనేకల్ పట్టణంలో సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వారోత్సవాలు కనేకల్ ప్రజలు సహకారం ఆమోగమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ అనిల్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి లక్కా చిన్నపరెడ్డి సర్కిల్ వరకు మెకానిక్ యూనియన్ సభ్యులు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బైక్ ర్యాలీ సాగింది. ర్యాలీ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదాల సమయంలో వాహనదారుడికే కాకుండా అతని కుటుంబ సభ్యులకు కూడా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు.

రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణతో వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరమణ, కనేకల్ పోలీసు సిబ్బంది, మెకానిక్ యూనియన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐ వెంకటరమణ



రోడ్డు భద్రత వారోత్సవాలు గురించి అవగాహన కల్పిస్తున్న సిఐ వెంకటరమణ

# రూ. 55 వేలు రికవరీకి ఆదేశం

**సామాజిక తనిఖీ ప్రజావేదిక..**
**పీడీ విజయప్రసాద్ ..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 31 :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలో 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి 31 వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల పైన ఈనెల లో సామాజిక తనిఖీ నీ డిఆర్పీ లు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో నిర్వహించిన తనిఖీ వివరాలను డి ఆర్ పి లు చదివి వినిపించారు. ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రజా వేదికలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 735 పనులకు వేజ్ పేమెంట్ కింద 5కోట్ల 29 లక్షలు, మెటీరియల్ పేమెంట్ కింద 3 కోట్లు 66 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రైతు పొలాల్లో బౌండరీ ట్రంచ్ పనులకు, ఫీడర్ చానల్స్ కు, మట్టి రోడ్లు వేయడానికి, రైతు పొలంలో ఫారం పండ్లు త్రవ్వడాని కి ఈ నిధులను వినియోగించడం జరిగిందన్నారు.ఈ పనుల పైన సామాజిక తనిఖీ వారు తనిఖీ నిర్వహించి ప్రజా వేదిక ద్వారా తెలియజేసారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీరాజ్ శాఖ వారితో సమన్వయం క్రింద మండలంలో సీసీ రోడ్లు పనులకు గాను 2 కోట్లకు పైగా ఖర్చు చెసిన పనుల పైన సామాజిక తనిఖీ వారు గత నెల రోజుల నుంచి తనిఖీలు నిర్వహించి తనిఖీ చేసిన నివేదికలను ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నివేదికలను ప్రజా వేదిక ద్వారా చదివి వినిపించారు. మండలంలోని 10 గ్రామపంచాయతీ లలో దాదాపుగా 55 వేల రూపాయలను రికవరీ కి ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ వారి నుండి సీసీ రోడ్ల పనులకు సంబంధించిన వాటిలో 45 వేల రూపాయలను రికవరికి ఆదేశించారు. పండ్ల తోటల పనుల్లో చనిపోయిన మొక్కలు నాటు కోవాలని సూచించారు. బౌండరీ ట్రెంచ్ మరలా తీయించు కొనేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ విజయ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, అడిషనల్ విజిలెన్స్ అధికారి నాగేశ్వరావు ఎస్ ఆర్ పి శ్రీ సి ఎన్ మూర్తి, ఏపీవో ఓబుళప్ప, టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, వైస్ సర్పంచ్ రాజు, ఉపాధి హామీ సిబ్బంది, డిఆర్పీ లు, రైతు కూలీలు, మండల ప్రజలు పాల్గొన్నారు.



పనుల వివరాలు వివరిస్తున్న డిఆర్పీ





పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు. మల్లినమడుగులో పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు. పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్

# ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## వృదుల్లో ఆనందోత్సాహాలు..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 31 :**
మండలం లోని అన్ని గ్రామాల్లో ఒకరోజు ముందుగానే వృద్యాప్య పెన్షన్ పంపిణీ చేయడంతో వృద్ధులు వికలాంగులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. గతానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడకుండా ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వీఎం పాండురంగప్ప, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మండల పార్టీ కన్వీనర్ జీకే ఈరన్న,మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , ఆదేశాల మేరకు టిటిడి బోర్డు మెంబర్ , ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో శనివారం హోట్టేబెట్టా, కల్లురోప్పం, కొత్తపాళ్యం, కె. పి. తాండ, లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.సింగల్ విండో డైరెక్టర్ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, పంచాయతీ అధ్యక్షులు దొడ్డరప్ప, నాయకులు రవికుమార్, పాల్గొన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు ఇలా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి వెళ్ళి ఉదయం నుంచి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేసారు. గౌట్టుగురికి లో మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, పంచాయతీ అధ్యక్షులు శ్రీనివాస్, ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర, రియాజ్, వన్నాప్పపాళ్యంలో నియోజకవర్గం ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి దాసప్పపాళ్యం లో మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు దొమ్మరహట్టి లో పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి మీసేవ వెంకటేష్ సోమఘట్ట లో ఉగ్రేగౌడ్ అవినకుంట లో మారన్న శివబాలయోగి ఆశ్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి తదితరులు పెన్షన్ లు పంపిణీ చేశారు.ఆదివారం సెలవు రోజు కావడం తో కూటమి ప్రభుత్వం వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు, ఒకరోజు ముందుగానే పెన్షన్ ఇవ్వాలన్న ఉద్దేశంతో 31వ తేదీన ఒకరోజు ముందుగానే పెన్షన్ దారులకు పెన్షన్ అందజేశారన్నారు.



ఎచ్‌టి హళ్లిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి





పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు. పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల ప్రధాన కార్యదర్శి ఉగ్ర గౌడ్. దొమ్మరహట్టిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న యూనిట్ ఇన్చార్జి వెంకటేష్

# యాడికిలో ఫ్రైడే డ్రై డే

**మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు..**

**యాడికి (తెలుగోడు), జనవరి 31 :**
యాడికి మండల కేంద్రంలో శనివారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల మేరకు శనివారం ఫ్రైడే డ్రై డే యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్. డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు యాడికి ఐదో సచివాలయం నందు ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేయడం జరిగింది అలాగే ఫ్రైడే వార్డు నందు ప్రజలకు ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే తప్పక పాటించవలెనని తెలియజేయడం జరిగినది వార్డు నందు ప్రజలకు తాగి పడేసిన టెంకాయ బొండాల నందు తాగి పడేసిన టీ కప్పుల నందు ఇంటి ఆవరణంలో గల పూల కుండీల నందు పాత టైర్ల నందు అలాగే ఇంటి లోపల రిఫ్రిజిరేటర్ వెనుక భాగం బాక్సుల నందు నీరు ఎక్కువగా నీరు నిల్వ ఉండకుండా చూడవలెనని తెలియజేయడం జరిగినది ఇళ్లలో తొట్లలో నీటిని తొలగించి కడిగిన తర్వాత ఒక గంట ఆరబెట్టి మరియు నీరు నింపుకోవడం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎం స్వర్ణలత మేల్ హెల్త్ అసిస్టెంట్ మద్దిలేటి ఎంఎల్ఎచ్పి శ్వేతా మాధురి ఆశా కార్యకర్తలు మహబూబ్బి వరలక్ష్మి సుజాత పాల్గొన్నారు.




ఫ్రైడే డ్రై డేలో భాగముగా కాలువలు శుభ్రం చేసి మందు పిచికారి చేస్తున్న వైద్య అధికారులు. సిబ్బంది.

# 2వ రాష్ట్ర స్థాయి సదస్సు జయప్రదం చేయండి

**గుత్తి (తెలుగోడు), జనవరి 31 :**
వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని కష్టజీవుల పొట్టలు కొట్టే వి బి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని ఫిబ్రవరి 2వ తేదీన అనంతపురం నగరంలోని వీకే మెమోరియల్ హాల్ హెచ్.ఎల్.సి ఆఫీస్ ఎదురుగా జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్ అధ్యక్షులు చందు కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున కామాట్లాడుతు ఫిబ్రవరి 2వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ గారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు గారు మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ వీ శివ నాగరాణి గారు రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ జిల్లాల నుండి ముఖ్యమైన నాయకులు వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు ఈసదస్సు లో పాల్గొంటారు ముఖ్యంగా 2006 ఫిబ్రవరి 2వ తేదీన అనంతపురం జిల్లాలో నార్పల మండలం బండ మీద పల్లి గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చట్టాన్ని ప్రారంభించి అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన జిల్లాలకు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ చట్టం ఒక వరము లాగా ఉన్నదని ఈ చట్టం వచ్చిన తర్వాత వ్యవసాయ కార్మికులను పేదలలోనూ చాలా మార్పులు వచ్చాయని అభివృద్ధి జరిగిందని వలసలు ఆత్మహత్యలు తగ్గాయని రైతుల పొలాల్లో ఉద్యాన పంటలు హార్టికల్చర్ బాగా డెవలప్ అయిందన్నారు కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 71 లక్షలు మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు అన్నారు అత్యధిక మందికి ప్రయోజనం చేకూర్చే పథకాన్ని నిర్వీర్యం చేయాలన్న ఆలోచన ప్రభుత్వం నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రామకృష్ణ నిర్మల రేణుకమ్మ మల్లికార్జున తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

# నేడు పాఠశాలలకు చిక్కి, కోడిగుడ్లు సరఫరా

**ఎంఈఓ శ్రీధర్..**

**రొళ్ల (తెలుగోడు), జనవరి 31 :**
మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదివారం కోడిగుడ్లు, చిక్కిలను సరఫరా చేస్తారని ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు.



ప్రధానోపాధ్యాయులు వారి వారి ఏజెన్సీలకు తెలియజేసే తప్పకుండా రిసీవ్ చేసుకుని స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలన్నారు.నమోదు చేసేటప్పుడు ఒక్క ఎగ్ కూడా ఎక్స్ట్రాగా నమోదు చేయకూడదని ఆ విధంగా చేసినట్లయితే చర్యలు తప్పవన్నారు.ఆన్లైన్లో ఎక్కువగా నమోదు చేసి రిసిప్ట్ డౌన్లోడ్ చేసినట్లయితే ప్రభుత్వం డబ్బు వృధాగా ఇచ్చినట్లు అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా నమోదు చేసుకోవాలన్నారు.

# చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

## భగ్గుమన్న టీడీపీ శేణులు..
## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం..

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై వైఎస్ఆర్‌సీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ముదిగుబ్బ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం ఉధృత నిరసనకు దిగారు. ముదిగుబ్బ నడిబొడ్డున ఎన్టీఆర్ సర్కిల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో రోడ్డెక్కి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయకత్వం వహించారు. తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు.
ఈ సందర్భంగా “గంట… అరగంట…”, “సుకన్య… సంజన…”, “ఆంబోతు…” వంటి నినాదాలతో ముదిగుబ్బ ప్రాంతం మిన్నంటింది. నిరసన కార్యక్రమం ఉధృతంగా సాగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.
ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ… రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైఎస్ఆర్‌సీపీ పాలనపై ప్రజలే ఇప్పటికే తీర్పు ఇచ్చారని అన్నారు. ఆ రాజకీయ నిరాశ, ఓటమి భయంతోనే అంబటి రాంబాబు వంటి నేతలు అసభ్య, అవమానకర వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులకు రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరిస్తూ, ప్రజల ఆగ్రహాన్ని తక్కువ అంచనా వేయొద్దని స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్లలో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి సరైన దిశలో నడిపిస్తూ, అభివృద్ధికి బలమైన పునాదులు వేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. అలాంటి అనుభవజ్ఞుడైన నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం వైసీపీ మానసిక దివాలాకోరుతనానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, వ్యక్తిగత దూషణలు, అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను కాలరాసే చర్యలని ఆయన అన్నారు.
ఇలాంటి వ్యాఖ్యలు ప్రజా నాయకుల గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రజలను తప్పుదారి పట్టించే కుట్రగా భావించాల్సి ఉంటుందని తుమ్మల మనోహర్ స్పష్టం చేశారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులకు మొదట నోటి దూషణల నుంచే పతనం ప్రారంభమైందని పేర్కొంటూ, ఇకనైనా బాధ్యతాయుత రాజకీయ సంస్కృతి పాటించాలని హితవు పలికారు. నిరసన అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ముదిగుబ్బ స్థానిక పోలీస్ స్టేషన్‌ను చేరుకుని సీఐ శివరాముడు కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయుడుపై ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని తెలుగుదేశం పార్టీ శ్రేణులు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో కొలసాని చంద్ర, గొర్తి నంద, యోగి వేమన జలాశయం చైర్మన్ జయ ప్రకాష్, మల్లెల నారాయణస్వామి, జేబి ఉల్లా, మర్తాడు రామోహన, దేగల శివయ్య, శ్రీనివాసులు నాయక్, పథకమూరి అమరా, కొడవాండ్లపల్లి, హరి, మర్తాడు అమరేశ్వర్ రెడ్డి, సానేవారిపల్లి కార్తీక్, ఉత్తమ నాయుడు, దాల్మిల్ సోము, అన్నమనేని ఆనంద్, గోనగుంట్ల సూరి, అన్నమనేని చరణ్, దాదావలి, పార్నపల్లి బాలు, బండ్లపల్లి కృష్ణ, శంకర్, గంగిరెడ్డిపల్లి శివయ్య, ఇందుకూరు రాజారెడ్డి, శివయ్య, దొరిగల్లు శంకర, నరసింహ, రామంజి, ఎర్రగుంటపల్లి భాను, సునీల్, మొలగల రామయ్య, చంద్రసేన, తిరుపాలు, అబ్దుల్లా, నరసింహ, గోపాల్, వెంకటపతి, లింగార్జున, చెరుకూరి విష్ణు, మహమ్మద్ రఫీ, రహీం, తుమ్మల శ్రీనివాసులు, తుమ్మల చిన్నశీనా, గాండ్ల చలపతి, గాండ్లవారిపల్లి సోము, సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై బైఠాయించిన టిడిపి శ్రేణులు



విలేకరులతో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు విచారకరం

**ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె ..**

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి చంద్రబాబుని వైసీపీ నేత అంబటి రాంబాబు వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి తీవ్రంగా ఆ వ్యాఖ్యలను ఖండించారు. అంబటి రాంబాబు ను ఎవరూ కూడా ఒక మనిషిలా చూడటం లేదని ఆయన పశువులా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ,సభ్యత, సంస్కారం లేకుండా వైసీపీ నేత అంబటి రాంబాబుకు లేవన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు.కానీ వైసీపీ నేతలకు ఏ మాత్రం మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఎంతో రాజకీయ అనుభవం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పైన ,ఆయన కుటుంబపైన ,తల్లి, భార్య పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతో దుర్మార్గమైన నీతిమాలిన వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని,అతని కుటుంబంపై ఎన్నో వ్యాఖ్యలు చేస్తూ మానసికంగా ఎంతో హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కూటమి నాయకులను పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులను కూడా ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి ఆంబోతులు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు.

# అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలి

## రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం ..
## టిడిపి నాయకులు..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 31 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పై చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ మాజీమంత్రి అంబటి రాంబాబు ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం రొళ్ల బస్టాండులో మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశాను. అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ స్లోగన్లతో టిడిపి శ్రేణులు మండిపడ్డారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబట్టి రాంబాబు చేసిన వాక్యాలను ఖండిస్తూ అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి పార్టీ నుండి అంబటి రాంబాబును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి సానుభూతిపరుడు నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణిని కించపరుస్తూ మాట్లాడితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఆ నాయకుడిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ జైలుకు పంపించారన్నారు.అనంతరం ర్యాలీ గా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కిళ సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మండల పార్టీ కన్వీనర్ జీకే ఈరన్న, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రగౌడ్, సింగల్ విండో డైరెక్టర్ భరత్, మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు



రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న టిడిపి నాయకులు

# మరోమారు జంటగా శివాజీ..లయ



నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

# నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా



విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది..

# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

## నటి శృతిహాసన్ భావోద్వేగం



కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజెంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా




## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.

ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# చిత్ర పరిశ్రమలో సెక్స్ వేధింపులు



చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమీందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.